# సీఎం కేసీఆర్‌ది ప్రజా సంక్షేమ పాలన

**బీఆర్ఎస్‌ది సకల జనుల మ్యానిఫెస్టో.. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు : ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్**



గౌతంనగర్‌లో జరిగిన బీఆర్ఎస్ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్



సమావేశానికి హాజరైన ముఖ్యనాయకులు, కార్యకర్తలు

నేరేడ్‌మెట్, అక్టోబర్ 17: సీఎం కేసీఆర్ విడుదల చేసిన బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టో సకల జనులకు మేలు చేసేలా ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ నందికంటి శ్రీధర్ అన్నారు. మంగళవారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వాణినగర్ కమ్యూనిటీ హాల్‌లో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టో తయారు చేశారని తెలిపారు. ప్రధానంగా పేద మహిళలకు రూ.400కే గ్యాస్ సిలిండర్ లభిస్తుండటంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తూ .. ఎన్నికల మ్యానిఫెస్టో రూపొందించారని అన్నారు. గత ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో లేని పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అన్ని వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి ఏదో ఒక రూపాన సంక్షేమ పథకాలు చేరాయని, అభివృద్ధి, సంక్షేమం అందిస్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునితా యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, వేణుయాదవ్, గౌతంనగర్ డివిజన్ బీఆ ర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం ఓల్డ్ అల్వాల్ హిల్స్‌లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

## ప్రజా సంక్షేమానికి బీఆర్ఎస్ భరోసా

మల్కాజిగిరి, అక్టోబర్ 17: ప్రజల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ భరోసా ఇస్తున్నదని కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్‌లో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మర్రి రాజశేఖర్ రెడ్డి, ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డోలి రమేశ్, పుదారి రాజేశ్ కన్న తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి డివిజన్, భగత్‌సింగ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి సర్కిల్‌లో పాదయాత్ర చేసి స్థానికుల సమస్యలను తెలుసుకుంటున్న మర్రి రాజశేఖర్ రెడ్డి

## అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

**మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి**

మల్కాజిగిరి, అక్టోబర్ 17: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం మల్కాజిగిరి, అల్వాల్ సర్కిళ్ల పరిధిలో నిర్వహించిన పార్టీ నాయకుల సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషిచేస్తామని అన్నారు. ప్రస్తు తం మారుతున్న రాజకీయ నేపథ్యంలో ప్రజలు, బీఆర్ఎస్ నా యకులు ఉన్నారని అన్నారు. ఇతర పార్టీల నాయకుల ప్రలోబాలకు లోనుకావద్దని అన్నారు. నాయకులు , కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీశ్‌గౌడ్, ఆకుల నర్సింగరావు, ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు చెరుకు సంబరాజు ముదిరాజ్, భిక్షపతి, ప్రసాద్, సురేశ్, శంకర్, పరశురాం, శ్రీనివాస్, కురుమయ్య, బాలచందర్, లింగం, వెంకటేశ్, రాజు, కిషోర్, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



మల్కాజిగిరి మండల ముదిరాజ్ మహాసభ నాయకులను కలసిన మర్రి రాజశేఖర్ రెడ్డి





ఏపీఐసీసీ కాలనీ సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

## ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలు

**బీఆర్ఎస్ మల్కాజిగిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి**



అల్వాల్ డివిజన్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు

అల్వాల్, అక్టోబర్ 17: పేదల ఆరోగ్యం కోసం మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ కృషి చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ డివిజన్‌లోని లోతుకుంటలో మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ అరుంధతి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..అమ్మ చెప్పిందని అందరికి ఉచితంగా వైద్య చికిత్సలు అందజేస్తున్నామని అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో తరచూ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేమూరి శ్రీధర్‌గౌడ్, సూర్యప్రకాష్ రెడ్డి, ప్రవీణ్, రాజు, రాజేష్‌కన్న, గోవర్ధన్ రెడ్డి, సాయి, శ్రీనివాస్, చోటు, నర్సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహిస్తాం..



ఆసియా క్రీడలో కాంస్య పతకం సాధించిన నిఖిత్ జరీన్‌తో అరుంధతి దవాఖాన సిబ్బంది

మల్కాజిగిరి, అక్టోబర్ 17: క్రీడాకారులను ప్రోత్సహిస్తామని బీఆర్ఎస్ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆసియా క్రీడలో కాంస్య పతకం సాధించిన నిఖిత్ జరీన్‌ను అరుంధతి దవాఖాన సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ..క్రీడాకారిణి నిఖిత్ జరీన్ సీఎంఆర్ కాలేజీలో చదువుకుంటున్నారని, ఆమెకు క్రీడలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని అన్నా రు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఆర్ఐటీ విద్యా సంస్థల చైర్మన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు పవన్‌కుమార్‌కు సాహితీ పురస్కారం



రామంతాపూర్, అక్టోబర్ 17 : కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు కోడం పవన్‌కుమార్ రచించిన కరోనాలాక్ డౌన్ 360 డిగ్రీస్ వ్యాస సంపుటి ప్రతిష్టాత్మక తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారానికి ఎంపికైంది. హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిదా విద్యాల యం 2021 సంవత్సరానికి గాను వివిధ సాహితీ ప్రక్రియలో ఉత్తమ గ్రంథాలకు ప్రకటించిన గ్రంథాలలో కరోనా లాక్ డౌన్ .360 డిగ్రీస్ వ్యాస సంపుటికి సాహితీ పురస్కారం లభించింది. ఈ పురస్కారం కింద రూ.20,116 నగదుతోపాటు త్వరలో జరిగే ప్రత్యేక వేడుకల్లో సత్కరిస్తారు. ఆయన మాట్లాడుతూ తెలుగు విశ్వవిద్యాలయం సాహితీ పురస్కారంరావడం ఆనందంగా ఉందన్నారు.

## ఇండో యురోపియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్‌గా నర్రా సుఖేందర్‌రెడ్డి

కాప్రా/మల్లాపూర్ , అక్టోబర్ 17: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీకి చెందిన నర్రా సుఖేందర్‌రెడ్డి ఇండో యూరోపియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు ఇండో యూరోపియన్ చాంబర్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ సంస్థ ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ఠాకూర్ సింఘాల్.. సుఖేందర్‌రెడ్డిని కోఆర్డినేటర్‌గా నియమిస్తూ నియామక పత్రం జారీ చేశారు.